05-10-2021 ఉదయము : మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

" మధురమైన పిల్లలూ - పతితంగా, నల్లగా తయారైన ఆత్మలను - శరీరాలను, తండ్రి స్మృతి ద్వారా పావనంగా చేయండి, ఎందుకంటే ఇప్పుడుపావన ప్రపంచంలోకి వెళ్ళాలి. "

ప్రశ్న :- భగవంతుడు ఏ పిల్లలకు లభిస్తారు, తండ్రి ఏ లెక్కాచారం తెలిపించారు ?

జవాబు :- ఎవరు ప్రారంభం నుండి భక్తి చేశారో, వారికే భగవంతుడు లభిస్తారు. తండ్రి ఈ లెక్కాచారం తెలిపారు - అందరికంటే ముందు మీరు భక్తి చేస్తారు. అందువలన మీకే మొట్టమొదట భగవంతుని ద్వారా జ్ఞానము లభిస్తుంది. ఈ జ్ఞానము వలన మీరు మళ్ళీ నూతన ప్రపంచంలో రాజ్యపాలన చేస్తారు. తండ్రి అంటున్నారు - మీరు నన్ను అర్ధకల్పము స్మృతి చేశారు. ఇప్పుడు మీ భక్తికి ఫలమిచ్చేందుకు నేను వచ్చాను.

పాట :- మరణించినా మీ ఒడిలోనే... (మర్‌నా తేరీ గలీమె....)

ఓంశాంతి. పిల్లలు పాట విన్నారు. ఎవరైనా మరణిస్తే మరో తండ్రి వద్ద జన్మ తీసుకుంటారు. మేము ఆత్మలమని మీకు తెలుసు. అది శరీర విషయం. ఒక శరీరాన్ని వదిలి, మరో తండ్రి వద్దకు వెళ్తారు. మీరు ఎంత మంది సాకార తండ్రులను పొందారు? నిజానికి మీరు నిరాకార తండ్రి పిల్లలు. ఆత్మలైన మీరు పరమపిత పరమాత్మని పిల్లలు. అక్కడే నివసించేవారు. దానిని నిర్వాణధామము లేక శాంతిధామమని అంటారు. తండ్రి కూడా అక్కడే ఉంటారు. మీరు ఇక్కడకు వచ్చి లౌకిక తండ్రికి పిల్లలుగా అయినప్పుడు ఆ తండ్రిని మర్చిపోతారు. సత్యయుగంలో మీరు సుఖంగా ఉంటారు కనుక ఆ పారలౌకిక తండ్రిని మర్చిపోతారు. సుఖంలో ఆ తండ్రిని స్మృతి చేయరు. దు:ఖంలో గుర్తు చేసుకుంటారు. ఆత్మ గుర్తు చేసుకుంటుంది. లౌకిక తండ్రిని స్మృతి చేయునప్పుడు బుద్ధి శరీరం వైపు ఉంటుంది. ఆ తండ్రిని స్మృతి చేస్తూ, ' ఓ బాబా! ' అని అంటారు. ఇరువురూ తండ్రులే. సరియైన పదము తండ్రే. వారు కూడా తండ్రే, వీరు కూడా తండ్రే. ఆత్మ ఆత్మిక తండ్రిని స్మృతి చేస్తుంది. అప్పుడు బుద్ధి అటువైపు వెళ్ళిపోతుంది. ఇది తండ్రి కూర్చొని పిల్లలకు అర్థం చేయిస్తున్నారు. ఇప్పుడు తండ్రి వచ్చి మనలను తనవారిగా చేసుకున్నారని మీకు తెలుసు. తండ్రి అంటున్నారు - నేను మొట్టమొదట మిమ్ములను స్వర్గంలోకి పంపించారు. మీరు చాలా ధనవంతులుగా ఉండేవారు. తర్వాత 84 జన్మలు తీసుకొని డ్రామా ప్లాను అనుసారం ఇప్పుడు దు:ఖితులుగా ఉన్నారు. డ్రామానుసారం ఈ పాత ప్రపంచం సమాప్తమవుతుంది. మీ ఆత్మ మరియు శరీర రూపి వస్త్రము రెండూ సతోప్రధానంగా ఉండేవి. ఆత్మ బంగారు యుగము నుండి వెండి యుగంలోకివచ్చినప్పుడు శరీరం కూడా వెండిలోకి వచ్చింది. తర్వాత రాగి యుగంలోకి వచ్చింది. ఇప్పుడు మీ ఆత్మ

పూర్తిగా పతితమైపోయింది. కావున శరీరం కూడా పతితంగానే ఉంది. 14 క్యారట్ల బంగారును ఎవ్వరూ ఇష్టపడరు. అది నల్లగా అవుతుంది. మీరు కూడా ఇప్పుడు నల్లగా, ఇనుప యుగము వారిగా అయ్యారు. ఇప్పుడు నల్లగా అయిన ఆత్మ మరియు శరీరం మళ్ళీ పవిత్రంగా ఎలా అవ్వాలి? ఆత్మ పవిత్రంగా అయితే శరీరంకూడా పవిత్రమైనదే లభిస్తుంది. ఆత్మ పవిత్రంగా ఎలా అవుతుంది? గంగా స్నానము చేస్తే అవుతుందా? అవ్వదు. *ఓ పతిత పావనా!* రండి అని పిలుస్తారు. ఆత్మ ఇలా పిలిచినందున బుద్ధి పారలౌకిక తండ్రి వైపు వెళ్ళిపోతుంది.'ఓ బాబా!' అని అంటారు. బాబా అనే పదము ఎంత మధురమైనదో చూడండి. 'బాబా, బాబా' అని భారతదేశంలోనే అంటారు. ఇప్పుడు మీరు ఆత్మాభిమానులుగా అయ్యి బాబావారిగా అయ్యారు. బాబా అంటున్నారు - నేను మిమ్ములను స్వర్గంలోకి పంపించాను. అక్కడ నూతన శరీరాన్ని ధరించిఉండేవారు. ఇప్పుడు మీరు ఎలా తయారయ్యారు? ఈ మాటలు సదా బుద్ధిలో ఉండాలి. తండ్రిని మాత్రమే స్మృతి చేయాలి. '*ఓ బాబా! ఆత్మలమైన మేము పతితులుగా అయ్యాము,* ఇప్పుడు మీరు వచ్చి పావనంగా చేయండి' అని అందరూ స్మృతి చేస్తారు. డ్రామాలో ఈ పాత్ర కూడా ఉంది. అందుకే పిలుస్తారు. డ్రామా ప్లాను అనుసారం పాత ప్రపంచం నుండి కొత్త ప్రపంచంగా అవ్వవలసినప్పుడే వారు వస్తారు అనగా సంగమ యుగంలోనే వస్తారు. తండ్రి అత్యంత ప్రియమైనవారని పిల్లలకు నిశ్చయముంది. స్వీట్, స్వీటెస్ట్(తీపి, అత్యంత తీపి) అని కూడా అంటారు. ఇప్పుడు



మధురమైన వారెవ్వరు? లౌకిక సంబంధంలో మొదట జన్మనిచ్చువారు తండ్రి, తర్వాత టీచరు. టీచరు ద్వారా చదువుకొని పదవిని పొందుతారు. జ్ఞానము ఆదాయానికి మూలము. జ్ఞానమంటే నాలెడ్జ్, యోగమంటే స్మృతి. బేహద్ గురించి ఎవ్వరికీ తెలియదు. శివబాబా బ్రహ్మ ద్వారా స్థాపన చేయిస్తారని చిత్రంలో స్పష్టంగా చూపించబడింది కూడా.

కృష్ణుడురాజయోగమెలా నేర్పిస్తాడు!రాజయోగము సత్యయుగంకొరకే నేర్పించబడుతుంది. కావున తప్పకుండా తండ్రి సంగమ యుగంలోనే నేర్పించి ఉంటారు. సత్యయుగాన్ని స్థాపన చేయువారు తండ్రి. వారు బ్రహ్మ ద్వారా చేయిస్తారు. చేసి చేయించేవారు కదా. వారు త్రిమూర్తి బ్రహ్మ అని అంటారు. కానీ అత్యంత ఉన్నతులు శివుడు కదా. అతను సాకారుడు, వీరు నిరాకారులు. సృష్టి కూడా ఇదే. ఈ సృష్టిచక్రమే తిరుగుతూ ఉంటుంది, రిపీట్ అవుతూ ఉంటుంది. సూక్ష్మవతనంలోని సృష్టి చక్రానికి మహిమ లేదు. ప్రపంచ చరిత్ర-భూగోళాలు రిపీట్ అవుతాయి. సత్య త్రేతా, ద్వాపర, కలియుగాలని అంటారు. మధ్యలో సంగమయుగము తప్పకుండా ఉండాలి. లేకుంటే కలియుగాన్ని సత్యయుగంగా ఎవరు చేస్తారు? నరకవాసులను స్వర్గవాసులుగా చేసేందుకు తండ్రి సంగమ యుగంలోనే వస్తారు. ఎంత పురాతన ప్రపంచమో అంత ఎక్కువ దు:ఖముంటుంది. ఆత్మ ఎంత తమోప్రధానంగా అవుతూ ఉంటుందో అంత దు:ఖాన్ని అనుభవిస్తుంది. దేవతలు సతోప్రధానమైనవారు. ఇది అత్యంత ఉన్నతమైన అథారిటీ, గాడ్‌ఫాదర్లీ ఈశ్వరీయ గవర్నమెంట్ (ప్రభుత్వం). జతలో ధర్మరాజు కూడా ఉన్నారు. తండ్రి అంటున్నారు - మీరు శివాలయంలో ఉండేవారు. ఇప్పుడిది వేశ్యాలయం. మీరు పావనంగా ఉండేవారు. ఇప్పుడు పతితులుగా అయ్యారు. అందువలన మేము పాపులమని అంటారు. ఆత్మ అంటుంది - నాలో ఏ గుణమూ లేదు. ఏ దేవతా మందిరంలోకి వెళ్ళినా వారి ముందు నిలబడి ఈ మాటలు అంటారు. కానీ తండ్రి ముందు చెప్పాలి. వారిని వదిలి సోదరులకు చెప్తారు. ఈ దేవతలు మీ సోదరులు కదా. సోదరుల నుండి ఏమీ లభించదు. సోదరులను పూజిస్తూ-పూజిస్తూ క్రిందకు వచ్చేశారు. తండ్రి వచ్చి ఉన్నారు, వారి నుండి మాకు వారసత్వం లభిస్తుందని ఇప్పుడు పిల్లలైన మీకు తెలుసు. మిగిలిన మనుష్యులకు తండ్రిని గురించి తెలియనే తెలియదు. సర్వవ్యాపి అని అనేస్తారు. కొంతమంది అఖండ జ్యోతి తత్వమని అంటారు. కొంతమంది వారు నామ-రూపాలకు అతీతమైనవారని అంటారు. అరే! మీరు అఖండజ్యోతి స్వరూపమని అంటూ మళ్ళీ నామ-రూపాలు లేవని ఎలా అంటారు? తండ్రి అంటే ఎవరో తెలియని కారణంగానే పతితులుగా అయ్యారు. తమోప్రధానంగా కూడా అయ్యే తీరాలి. తర్వాత మళ్ళీ తండ్రి వచ్చినప్పుడు అందరినీ పావనంగాచేస్తారు. ఆత్మలన్నీ నిరాకార ప్రపంచంలో తండ్రి జతలో ఉంటాయి. అక్కడ నుండి ఇక్కడకు వచ్చి సతో, రజో, తమోలలో పాత్రను అభినయిస్తాయి. ఆత్మలే తండ్రిని స్మృతి చేస్తాయి. తండ్రి వచ్చి చెప్తున్నారు - నేను బ్రహ్మ శరీరాన్ని ఆధారంగా తీసుకుంటాను. ఇది భాగ్యశాలీ రథము. ఆత్మ లేకుండా రథము ఉండదు. భగీరథుడు గంగను తెచ్చాడని అంటారు. కానీ అలా జరగదు. కానీ వారేం చెప్తున్నారో వారికే తెలియదు.

ఇది జ్ఞానవర్షమని పిల్లలైన మీకు అర్థం చేయించారు.దీని వలన ఏంజరుగుతుంది? పతితుల నుండి పావనంగా అవుతారు. గంగ, యమునా నదులు సత్యయుగంలో కూడా ఉంటాయి. కృష్ణుడు యమునా నదీ తీరంలో ఆట పాటలాడుకున్నాడని అంటారు. అటువంటి మాటలేవీ లేవు. అతను సత్యయుగంలోని రాకుమారుడు. అతను చాలా జాగ్రత్తగా పాలన చేయబడతాడు ఎందుకంటే పుష్పము వంటి వాడు కదా. పుష్పాలెంతో సుందరంగా ఉంటాయి. పుష్పాల నుండి అందరూ సువాసనను తీసుకుంటారు. ముళ్ళ నుండి సువాసన తీసుకోరు. ఇది ముళ్ల ప్రపంచం. తండ్రి వచ్చి ముళ్ల అడవినిపూలతోటగా చేస్తున్నారు. అందువలన వారి పేరు బబుల్‌నాథ్ అని కూడా ఉంచారు. ముళ్ళ నుండి పుష్పాలుగా చేస్తారు. అందుకే ముళ్ళ నుండి పుష్పాలుగా చేయు బాబా అని మహిమ చేస్తారు. ఇప్పుడు పిల్లలైన మీకు తండ్రి పై ఎంత ప్రేమ ఉండాలి! ఇప్పుడు మనము




అనంతమైన తండ్రికి చెందినవారిగా అయ్యామని మీకు తెలుసు. ఇప్పుడు మీ సంబంధం వారితోనూ ఉంది, లౌకిక తండ్రితో కూడా ఉంది. పారలౌకిక తండ్రిని స్మృతి చేయడం వలన మీరు పావనంగా అవుతారు. ఆత్మకు లౌకిక తండ్రి ఎవరో, పారలౌకిక తండ్రి ఎవరో తెలుసు. భక్తిమార్గంలో కూడా ఆత్మకు - అతను లౌకిక తండ్రి అని, వీరు గాడ్‌ఫాదర్ అని తెలుసు. అవినాశి తండ్రిని స్మృతి చేస్తారు. ఆ తండ్రి వచ్చి ఎప్పుడు స్వర్గ స్థాపన చేస్తారో ఎవ్వరికీ తెలియదు. తండ్రి పతితులను పావనంగా చేసేందుకే వస్తారు. కావున వారు

సంగమ యుగంలోనే వస్తారు. శాస్త్రాలలో కల్పము ఆయువు లక్షల సంవత్సరాలని వ్రాసి మనుష్యులను గాఢాంధకారంలో వేసేశారు. చాలా భక్తి చేయువారికి భగవంతుడు లభిస్తాడని అంటారు. కావున అందరికంటే ఎక్కువ భక్తి చేయువారికి, తప్పకుండా మొదటనే భగవంతుడు లభించాలి. తండ్రి లెక్కాచారం కూడా తెలిపించారు. అందరికంటే ముందు భక్తి చేసేది మీరే. కనుక మొట్టమొదట భగవంతుని ద్వారా జ్ఞానము మీకే లభించాలి. తర్వాత మీరు నూతన ప్రపంచంలో రాజ్యపాలన చేయండి. అనంతమైన తండ్రి పిల్లలైన మీకు జ్ఞానమిస్తున్నారు. ఇందులో ఎలాంటి కష్టమూ లేదు. తండ్రి అంటున్నారు - మీరు అర్ధకల్పము నన్ను స్మృతి చేశారు. సుఖంలో ఎవ్వరూ స్మృతి చేయరు. చివర్లో దు:ఖితులుగా అయినప్పుడు నేను వచ్చి సుఖవంతంగా తయారు చేస్తాను. ఇప్పుడు మీరు చాలా గొప్పవారిగా అవుతారు. ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి మొదలైనవారి బంగళాలు చాలా ఫస్ట్‌క్లాసుగా ఉంటాయి. ఫర్నీచర్ మొదలైనవన్నీ ఫస్టుక్లాసుగా ఉంటాయి. మీరు ఎంతో గొప్ప వ్యక్తులుగా(దేవతలు) అవుతారు. దైవీగుణాలు గల దేవతలుగా స్వర్గానికి అధికారులుగా అవుతారు. అక్కడ మీ కొరకు వజ్ర వైఢూర్యాల భవనాలుంటాయి. అక్కడ మీ ఫర్నీచరు బంగారుతో పొదగబడి ఫస్ట్‌క్లాసుగా ఉంటుంది.

ఇది రుద్ర జ్ఞాన యజ్ఞము. శివుని రుద్రుడని కూడా అంటారు. భక్తి పూర్తి అయినప్పుడుభగవంతుడు రుద్ర యజ్ఞాన్ని రచిస్తారు. సత్యయుగంలో యజ్ఞము లేక భక్తి అనే మాటే ఉండదు. ఈ అవినాశి రుద్రజ్ఞాన యజ్ఞాన్ని తండ్రి ఇప్పుడు మాత్రమే రచిస్తారు. దాని స్మృతి తర్వాత మహిమ చేయబడ్తుంది. భక్తి సదా కొనసాగదు. భక్తి మరియు జ్ఞానము. భక్తి రాత్రి, జ్ఞానము పగలు. తండ్రి వచ్చి పగలుగా చేస్తాడు కావున పిల్లలకు తండ్రి పై ఎంత ప్రేమ ఉండాలి! తండ్రి మనలను విశ్వానికి యజమానులుగా చేస్తాడు. అత్యంత ప్రియమైన తండ్రి కదా. వారి కంటే ప్రియమైనవారు ఎవ్వరూ లేరు. అర్ధకల్పము నుండి స్మృతి చేస్తూ వచ్చారు. బాబా, మీరు వచ్చి మా దు:ఖాన్ని హరించండి. ఇప్పుడు తండ్రి వచ్చి అర్థం చేయిస్తున్నారు - పిల్లలూ, మీరు మీ గృహస్థ వ్యవహారంలోనే ఉండాలి. ఇక్కడ బాబా వద్ద ఎంతవరకు కూర్చుంటారు. నా జతలో పరంధామంలో మాత్రమే ఉండగలరు. ఇక్కడ ఉండలేరు. ఇక్కడ జ్ఞానం చదువుకోవాలి. జ్ఞానం చదువుకునేవారు కొంతమంది మాత్రమే  ఉంటారు. లౌడ్‌స్పీకర్‌లో ఎప్పుడైనా చదువుకుంటారా?టీచరు ప్రశ్నలెలా వేస్తారు? లౌడ్‌స్పీకరులో జవాబు ఎలా చెప్తారు? అందువలన కొద్ది కొద్ది విద్యార్థులను చదివిస్తారు. కళాశాలలు చాలా ఉంటాయి. అందరికీ పరీక్షలు జరుగుతాయి. రిజల్టు వస్తుంది. ఇక్కడ ఒక్క తండ్రి మాత్రమే చదివిస్తారు. లౌకిక తండ్రి మరియు పారలౌకిక తండ్రి అని ఇరువురు తండ్రులున్నారని అర్థం చేయించాలి. దు:ఖంలో ఆ పారలౌకిక తండ్రిని స్మృతి చేస్తారు. ఇప్పుడు ఆ తండ్రి వచ్చి ఉన్నారు. మహాభారత యుద్ధము కూడా ఎదురుగా నిలబడి ఉంది.

వారు మహాభారత యుద్ధంలో కృష్ణుడు వచ్చాడని అంటారు. కానీ అలా జరిగేందుకు వీలే లేదు. పాపం అందరూ అయోమయంలో ఉన్నారు. అయినా కృష్ణ, కృష్ణ...... అని అంటూ ఉంటారు. ఇప్పుడు అత్యంత ప్రియమైనవారు శివుడు, కృష్ణుడు కూడా ప్రియమైనవాడే. కానీ వారు నిరాకారులు, ఇతను సాకారుడు. నిరాకార తండ్రి సర్వాత్మలకు తండ్రి. ఇరువురూ అత్యంత ప్రియమైనవారే. కృష్ణుడు కూడా విశ్వానికి అధికారి కదా. ఇప్పుడు ఎవరు ఎక్కువ ప్రియమైనవారో మీరు నిర్ణయించవచ్చు. శివబాబాయే మనలను కృష్ణుని వలె అర్హులుగా తయారుచేస్తారు. కృష్ణుడేం చేస్తాడు? అతడిని అలా తయారు చేసినవారు తండ్రే కదా. కావున తండ్రికే మహిమ ఎక్కువగా ఉండాలి కదా. తండ్రి అర్థం చేయించారు - మీరందరూ పార్వతులే. అమరనాథుడైన ఈ శివుడు మీకు కథను వినిపిస్తున్నారు. మీరే అర్జునులు, మీరే ద్రౌపదులు. ఈ వికారీ ప్రపంచాన్ని రావణ రాజ్యమని అంటారు. అది నిర్వికార ప్రపంచము. వికారుల మాటే ఉండదు. నిరాకార తండ్రి వికారి ప్రపంచాన్ని రచిస్తారా? వికారాలలోనే దు:ఖముంది. సన్యాసులది హఠయోగము, నివృత్తి మార్గము. కర్మ సన్యాసమెప్పుడూ జరగదు. ఆత్మ శరీరం నుండి వేరైనప్పుడే అది జరుగుతుంది. కర్మల లెక్కాచారం మళ్ళీ గర్భజైలులో ప్రారంభమౌతుంది. కర్మ సన్యాసమని అనడం తప్పు. హఠయోగము మొదలైనవి ఎన్నో నేర్చుకుంటారు. గుహలలోకి వెళ్ళి కూర్చుంటారు, అగ్నిలో కూడా నడుస్తారు. క్షుద్రశక్తులు కూడా చాలా ఉన్నాయి. ఇంద్రజాలం ద్వారా చాలా వస్తువులు తీసి చూపిస్తారు. భగవంతుని కూడా ఇంద్రజాలికుడు, రత్నాగరుడు, వ్యాపారస్థుడు అని అంటారు. కానీ వారి(హఠయోగులు) ద్వారా ఎవ్వరికీ గతి, సద్గతి లభించదు. సద్గురువైన తండ్రే వచ్చి అందరికీ గతి, సద్గతినిస్తారు. మంచిది.

మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము :-

1. ముళ్ళ నుండి పుష్పాలుగా చేసే అత్యంత ప్రియమైనవారు ఒక్క తండ్రి మాత్రమే. వారిని చాలా ప్రీతిగా స్మృతి చేయాలి. సుగంధ భరిత పావన పుష్పాలుగా తయారై అందరికీ సుఖాన్నివ్వాలి.
2. ఈ జ్ఞానము(చదువు) ఆదాయానికి మూలము. దీని వలన మీరు 21 జన్మలకు చాలా గొప్ప వ్యక్తులుగా అవుతారు. అందువలన ఈ చదువును చాలా బాగా చదవాలి, ఇతరులను చదివించాలి. ఆత్మాభిమానులుగా అవ్వాలి.

వరదానము :- " బాప్‌దాదాను మీ తోడుగా(సాక్షిగా) భావించి డబుల్ ఫోర్సుతో కార్యము చేసే సహజ యోగీ భవ "

ఏ పని చేస్తున్నా బాప్‌దాదాను మీ సాక్షిగా చేసుకుంటే డబుల్ ఫోర్సుతో పని జరుగుతుంది. స్మృతి కూడా చాలా సహజంగా ఉంటుంది. ఎందుకంటే ఎవరైతే సదా జతలో ఉంటారో వారికి బాబా స్మృతి స్వతహాగా ఉంటుంది. కనుక ఇలా సాక్షిగా ఉండుట వలన లేక బుద్ధి ద్వారా నిరంతరంసత్యమైన సాంగత్యంచేయుట వలనసహజయోగులుగా అవుతారు, అంతేకాక శక్తిశాలి సాంగత్యం ఉన్న కారణంగా ప్రతి కర్తవ్యంలో(పనిలో) మీకు డబుల్ ఫోర్సు ఉంటుంది. తద్వారా ప్రతి కార్యంలో సఫలత అనుభవమవుతుంది.

స్లోగన్ :- "ఎవరైతే ఎప్పుడూ మాయ ప్రభావంలో పరవశమవ్వరో వారు మహారథులు "

-: ఓంశాంతి :-